# సత్యాన్వేషణ

మొదట్లో ప్రపంచాన్ని అర్థం చేసుకోడానికి 'నేను' అంటే ఏమిటో అర్థం చేసుకోటానికి ప్రయత్నించారు. దీనివల్ల బాహ్య పరిస్థితులకు అప్రాధాన్యత యేర్పడింది. కొన్నాళ్ళకి వాటిని గురించి ఆలోచించటమే మానేశారు. పర్యవసానం, ప్రపంచాన్ని రోసి అరణ్యాలపాలవటం....

వెంటనే సత్యం తెలుసుకోటానికి మార్గం యిది కాదు అనుకొని, బాహ్య పరిస్థితుల్ని అర్థంచేసుకోటానికి ప్రయత్నించారు. 'నేను'కి అప్రాధాన్యత ఏర్పడింది. కొన్నాళ్ళకి బాహ్య పరిస్థితుల్ని గురించి తప్ప నేనుని గురించి ఆలోచించటం మానేశారు. దీనితో మానవుడు పరిస్థితులకు బానిసగా యంత్రంగా తయారయ్యాడు. 'నేను' నీ 'బాహ్యపరిస్థితు' ల్నీ-ఈ రెంటినీ అర్థం చేసుకొని సమన్వయం చేసుకుంటే సత్యం తెలుసుకోగలుగుతాం.